విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించండి

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి

విశాలాంధ్ర-తణుకు: ఇల్లు, విద్యా, వైద్యం ప్రజల ముంగిటకే చేర్చిన గొప్ప ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడు ఆశీర్వదించాలని రాష్ట్ర పౌరసరాలు, వినియోగ దారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను పూర్తి చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ కాకినాడ జిల్లా పెద్దాపురం సామర్లకోటలో గృహోత్సవాల్లో పాల్గొని వైయస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఅవుట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం తణుకు మండలం దువ్వ గ్రామం జగనన్న లేఅవుట్‌లో గృహోత్సవాలు కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరాలు, వినియోగాదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని రాష్ట్ర పౌరసరాలు, వినియోగాదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిదులు పాల్గొని ప్రాంభించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లా డుతూ ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి అన్ని విధాలుగా సాయం చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో పాటుపడుతున్నా రన్నారు. జిల్లాలో 1.05 లక్షల మందికి ఇళ్ల పట్టాలను అందజేసినట్టు తెలిపారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ దువ్వ గ్రామ ప్రజలకు హైవే పక్కనే ఖరీదైన స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు.లబ్ధిదారు ఆకుల దుర్గా మాట్లాడుతూ సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుంది అనుకున్నానని, ఇల్లు లేని వారి కష్టం ఇల్లు లేని వారికే తెలుస్తుందన్నారు. పేదవాళ్లకు గృహ నిర్మాణాలు చేసి ఇచ్చిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె చెన్నయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి డాక్టర్ ఆర్సీ ఆనంద కుమార్, ఈఈ బి.వెంకట రమణ, ప్రత్యేక అధికారి పి. శ్రీనివాస రావు, తహశీల్దారు పియస్ డి. ప్రసాదు, యంపిడివో కె. కిరణ్‌కుమార్, జెడ్పీటీసి సభ్యులు ముళ్ళపూడి అన్నపూర్ణదేవి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాల్లోనే ఆరోగ్యానికి భరోసా

విశాలాంధ్ర -నరసాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామ కూరిపాలెం గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బంది పేదలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అన్ని కుటుంబాల వద్దకు ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, వలంటీర్లు వెళ్లి ఇంటింటా సర్వే చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. చామకూరి పాలెం గ్రామంలో 1,224 కుటుంబా లకు 3,500 మంది జనాభా ఉండగా అందరినీ కలిసి 735, మందికి వైద్య పరీక్షల నిమిత్తం టోకెన్లు ఇచ్చినట్టు తెలిపారు. గ్రామంలో రూ. 6,లక్షల మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేసిన ఎంపీ. యు .పి స్కూలును ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, సర్పంచ్ బొక్క రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

13న ఆటో నగర్ ఎన్నికలు

విశాలాంధ్ర - ఏలూరు : ఆటో నగర్ మాజీ అధ్యక్షులు నాణ భూషణం ఆటో నగర్ అభివృద్ధికి కృషి చేసింది శూన్యం అని ఎన్నికల కమిటీ సభ్యులు మల్లవరపు రంగారావు విమర్శించారు. గురువారం స్థానిక ఆటో నగర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఆటో నగర్ ను అభివృద్ధి చేయకుండా తన సొంత ప్రయోజనాలకు వినియోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో నగర్ అభివృద్ధికి కృషి చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. దీనితో అప్పటి పాలకవర్గాన్ని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించడానికి ముగ్గురు సభ్యులతో కమిటీ వేసిందని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ముప్పై ఏళ్లు పనిచేసినా నాగభూషణం ఆటోనగర్‌లో కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. అసోసియేషన్ రికార్డును అప్పగించాలని అభ్యర్థించినా నియంతలాగా వ్యవహరిస్తూ సభ్యులపై దౌర్జన్యాలకు పాల్పడటం అతని అహంకారానికి నిదర్శం అన్నారు. ఈనెల 16వ తేదీన అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ గురించి పత్రికా ప్రకటన ద్వారా తెలిపితే కోర్టుకు వెళ్లి అదహక్ కమిటీ సభ్యులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఈనెల 7,8 తేదీల్లో నామినేషన్లు స్వీకరించిన 9వ తేదీన స్క్రూట్నీ చేశామని 10వ తేదీన ఉపసంహరణలు పూర్తి అయిన తరువాత పోటీ చేసే సభ్యుల వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించామన్నారు. మాజీ అధ్యక్షులు నాగభూషణం ఆయన ప్యానల్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారని అసంపూర్తిగా సమాచారం ఉండడంతో ఆ నామినేషన్లు తిరస్కరించబడ్డాయన్నారు. ఈనెల 13వ తేదీన శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 4గంటలకు అసోసియేషన్ ఎన్నికలు 'బి' టీలోని అసోసియేషన్ బిల్డింగులో రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎన్నికల సహాయ సిబ్బంది ఉప్పులూరి హేమశంకర్, సాయన అభిలాష కుమార్, అసోసియేషన్ సభ్యులు పల్ల అప్పారావు, షేక్ షాన్ వాజ్, సయ్యద్ అబుద్దల్ కరీమ్ (ఆమీర్), మరకాల మురళీ, మంతెన వెంకటేశ్వరరావు, అజాద్ చంద్రశేఖర్, మాపూరి శ్రీనివాసరావు, అశోక్, బొడ్డు సురేష్, కాదులూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ
బహిరంగ వేలము నోటీసు

అర్.ఓ.సి.నెం. 84273/2023/ఎ1 తేది: 26-09-2023

ఏలూరు నగరపాలక సంస్థలో విలీనము కాబడిన **చోదిమెళ్ళ గ్రామ పంచాయతీనందు గల గవల్ల కోనేరు (చెరువు)**ను మూడు (3) సంవత్సరముల కాలమునకు బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చుటకుగాను **ది. 27.10.2023 వ తేదిన ఉదయం గం॥ 11.00లకు** ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణయందు బహిరంగవేలము నిర్వహించుటకు నోటీసు జారీ చేయడమైనది.

వ.నెం	వివరము	చెరువు పేరు	మొత్తము చెరువు	డిపాజిట్ చెరువు	స్వాలెన్సీ
1.	చోదిమెళ్ళ గ్రామ పంచాయతి	గవల్ల కోనేరు (చెరువు)	1	50,000/-	రూ.9,00,000/-

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు.
సంప్రదించవలసిన **ఫోన్ నెంబర్ : 9849907144**

కమీషనర్,
నగరపాలక సంస్థ ఏలూరు.

కార్మికులకు వరం ఈ- శ్రమ్

విపత్కర వేళ ఆర్థికంగా అండ

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ- శ్రమ్ కార్డు పొందడం పూర్తిగా ఉచితమైనా అవగాహన లోపం వల్ల చాలామంది ప్రయోజనాలకు దూరంగా ఉంటున్నారు. టైలర్లతో సహా చాలా రంగాలకు చెందిన శ్రామికులు ఈ-శ్రమ్ కార్డు పొందడానికి అర్హులు. నమోదు కూడా సులభం. ఈ-శ్రమ్‌లో నమోదైన కార్మికులు, వలస కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పలు ప్రయోజనాలు వర్తిస్తాయి. ఈ డేటా బేస్ ఆధారంగా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కల్పిస్తారు. కార్మికశాఖ ఎంత కసరత్తు చేస్తున్నా ఇంకా పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ-శ్రమ్ కార్డు పొందలేదు. కరోనా సంక్షోభ సమయంలో అసంఘటిత రంగ కార్మికుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకొని సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో 2021 ఆగస్టు 26 నుంచి ఈ-శ్రమ్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఏలూరు జిల్లాలో ప్రస్తుత సమాచారం ప్రకారం 5 లక్షల 35వేల 391 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 6 లక్షల 59 వేల 83 మందిని అసంఘటిత కార్మికులుగా కార్మిక శాఖ గుర్తించింది. వీరిలో ఏలూరు జిల్లాలో 3 లక్షల 58వేల 554 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 4 లక్షల44 వేల 733 మంది ఈ- శ్రమ్ లో నమోదయ్యారు. ఏలూరు 1 లక్ష 35 వేల 391 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 2 లక్షల 14 వేల 350 మంది అసంఘటిత రంగ కార్మికులు నమోదు చేసుకోవాల్సి ఉంది.

కార్డు పొందడం సులభం : ఈ-శ్రమ్ కార్డు పొందడం చాలా సులభం. కంప్యూటర్ పై అవగాహన ఉన్నవాళ్లు ఈ-శ్రమ్ వెబ్ సైట్ లోకి వెళ్లి సొంతంగా కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లు, మీసేవ సెంటర్లలో వివరాలను నమోదు చేసుకొని కార్డు పొందవచ్చు. బ్యాంకు ఖాతా నంబరు ఖాతాకు లింక్ అయిన ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఆధార్ కార్డు, ఫోటో ఉంటే సరిపోతాయి. వెబ్ సైట్ లో అప్ లోడ్ చేసిన తర్వాత సెల్ నంబర్ కు మెసేజ్ వస్తుంది. కార్డును ప్రింట్ తీసుకుంటే సరిపోతుంది. ఏదైనా సమస్య ఎదురైతే కార్మిక శాఖ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు.

ప్రయోజనాలు ఇలా : ఈ-శ్రమ్‌లో నమోదైన, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల పరిహారం అందుతుంది. సంపూర్ణ అంగ వైకల్యానికి రూ.2లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.1 లక్ష ప్రధానమంత్రి బీమా యోజన పథకం వర్తిస్తుంది. పొరుగు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఉపాధి పొందుతున్న కార్మికులు ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకుంటే తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తారు.

అసంఘటిత కార్మికులు అందరూ అర్హులే : అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు, వలస కార్మికులు, చిన్న, సన్నకారు, కౌలు రైతులు, కూలీలు, పశుపోషణ, వడ్రంగి, ఉప్పు తయారీ, ఇటుక బట్టీ, రాతి క్వారీ కార్మికులు, పని మనుషులు, క్షురకులు, కూరగాయలు, పండ్ల విక్రేతలు, చేతివృత్తులవాళ్లు, వీధి వ్యాపారులు, ఆశ, అంగన్వాడి వర్కర్లు, టైలర్లు, మత్స్యకారులు, నర్సరీ కూలీలు, ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, పాల వ్యాపారులు, కొరియర్, పేపర్ బాయ్స్, చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు, హమాలీలు, సెరికల్చర్, హోమ్ మెయిడ్స్, ఈఎస్ఐ, ఈపీఎఫ్ లో సభ్యత్వం లేని వారు, ఆదాయపు పన్ను పరిధిలో లేని వాళ్ళు అర్హులు. 16 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలి. అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకుని ప్రయోజనాలు పొందాలని కార్మిక శాఖ అధికారులు సూచిస్తున్నారు.

ఉత్సాహపూరిత వాతావరణంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో గృహ ప్రవేశాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం చేబ్రోలులో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో ఆనందోత్సాహాలతో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు జరిగాయి. ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అధ్యక్షత వహించిన కార్యక్ర మంలో కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి సందేశాన్ని అందరూ వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఇబ్బందులు వున్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల కుటుంబాల సొంతఇంటి కలను నిజం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) మాట్లాడుతూ ఉంగుటూరు నియోజక వర్గంలో 6 వేల ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికే 3,500 ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని మిగిలిన 2500 ఇళ్లు డిశంబరునాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి కొరిపల్లి జయలక్ష్మి, లక్ష్మీ సునీత, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, నాగమణి, పుప్పాల గోపి, దొంతంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో 9,048 ఓపీ నమోదు

విశాలాంధ్ర- ఏలూరు: ఏలూరు జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద గురువారం 25 గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష లో సాయంత్రం గం.5 వరకు 9,048 ఓపి నమోదైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. శర్మిష్ట తెలిపారు. వీరిలో మహిళలు 5,077 మంది కాగా పురుషులు 3,971 మంది వున్నారు. ఆరోగ్య పరీక్షల అనంతరం 125 మందికి మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు తెలిపారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 9 వేల 020 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు.ఏలూరు నరసింహారావుపేట అర్బన్ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష లో 183 ఓపి నమోదు కాగా వారిలో 131 మంది మహిళలు, 52 మంది పురుషులు కాగా మరి 14మందిని మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 183 మందికి ఉచితంగా మందులు అందజేశారు.

బియ్యం పంపిణీ వేగవంతంగా జరిగేందుకు చర్యలు

- విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - లింగపాలెం : రేషన్ బియ్యం పంపిణీ జాప్యం కాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సర్వరు సమస్య తలెత్తటంతో ఈనెలలో పంపిణీ చేసే బియ్యం సరఫరాలో జాప్యమవటంపై కార్డుదారులు ఆందోళన చెందుతున్నారని విశాలాంధ్రలో ఈనెల 8వ తేదీన ప్రచురించిన కథనంపై అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో బియ్యం పంపిణీ వేగవంతం అయ్యింది. కార్డుదారుల నుంచి వేలి ముద్రలు తీసుకోకుండా నేరుగా రేషన్‌కార్డు నెంబరు నమోదు చేసుకుని బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో లింగపాలెం, చింతలపూడి మండలాల్లో దాదాపు 46 వేల 360 మంది కార్డుదారులకు ఆరు వేల క్వింటాళ్ళ బియ్యం పంపిణీ రెండు రోజుల నుంచి వేగంగా జరుగుతుంది. ప్రస్తుతం చేస్తున్న బియ్యం పంపిణీ విధానం కార్డుదారులకు ప్రయోజనంగా ఉందని, దీనినే కొనసాగించాలని కార్డుదారులు కోరుతున్నారు.

ఈఓపీఆర్‌డిగా ఎంవిఎస్ రాంప్రసాద్



విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం మండల ఈ ఓ పి ఆర్ డి గా ఎంవిఎస్ రాంప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్య దర్శిగా పనిచేసి పదోన్నతిపై టి నరసాపురం మండలం ఈఓపీ ఆర్ డి గా నియమితులయ్యారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, గణపవరం మండలం గణపవరం గ్రామానికి చెందిన **అర్థల సారిక తండ్రి అర్థల పిచ్చయ్య** అను నాకు పాస్ పోర్టు కలదు. పాస్‌పోర్టు నెంబర్ **M 6254793.** గల పాస్‌పోర్టును **ది.10-09-2023**వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఒరిజినల్ పాస్‌పోర్టును బ్యాగులో పెట్టుకుని మా ఇంటివద్ద నుండి గణపవరం సెంటర్‌కు వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్ అందజేయగలరు.

అర్థల సారిక, తండ్రి అర్థల పిచ్చయ్య
డోర్ నెం :2-152, అంబేద్కర్ వీధి
సంత మార్కెట్ దగ్గర, గణపవరం గ్రామం,
గణపవరం మండలం,
పశ్చిమ గోదావరి జిల్లా-534198,
సెల్ : 8187078232

సర్టిఫికెట్స్ పోయినవి

తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడి మండలం అన్నదేవరపేటలో గ్రామ నివాసి **పసుపులేటి పవన్ కుమార్, తండ్రి లక్ష్మి నరసింహ స్వామికి** సంబంధించిన ఎస్.ఎస్.సి. ఒరిజినల్ మార్కుల జాబితా రి.నెం. **1711122765** మరియు ఇంటర్మీడియట్ ఒరిజనల్ మార్కుల జాబితా రి.నెం. **1905225661,** మరియు టి.సి., స్టడీ సర్టిఫికెట్స్ **ది. 25-9-23వ తేదీన** ఇంటినుండి ద్విచక్ర వాహనంపై గ్రామ బస్టాండ్‌లో ఉన్న జిరాక్స్ సెంటరుకు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

పసుపులేటి పవన్ కుమార్,
తండ్రి లక్ష్మి నరసింహస్వామి,
డోర్ నెం. 3-119, అన్నదేవరపేట,
తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరి జిల్లా

విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఛార్జీల పెంపుతో పేద,మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి జె.వి.రమణ రాజు, సీపీఎం పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు అన్నారు.రాష్ట్ర ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల భారం తగ్గించాలని,రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు ఇచ్చిన పిలుపు లో భాగంగా గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో వామ పక్షాల ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జే.వి.రమణ రాజు,సీపీఎం పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు మాట్లాడుతూ గురువారం నిర్వహించిన ప్రజా బ్యాలెట్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. మొత్తం 483 ఓట్లు రాగా వీటిలో విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా 481 ఓట్లు , అనుకూలంగా 2 ఓట్లు వచ్చినట్లు తెలిపారు. ప్రజలంతా విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంత రావు, మండల కమిటీ సభ్యులు గొలిమే బాలయేసు, తాళ్లూరి నాగరాజు,హనుమంతు, గట్టయ్య, సీపీఎం నాయకులు చల్లారి మాణిక్యాలరావు, వంగా గోపి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు సోదెం వెంకటేశ్వరరావు మృతి



విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: సీపీఐ నాయకులు సోదెం వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. మలేరియాతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యం అనంతరం ఇంటికి చేరుకున్న వెంకటేశ్వరరావు మళ్లీ అస్వస్థతకు గురికాగా కన్నాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

పలువురి సంతాపం : సోదెం వెంకటేశ్వరరావు మృతికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, రెడ్డి శ్రీనివాస డాంగే సంతాపం తెలిపారు.అతి చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై వెంకటేశ్వరరావు మరణించడం బుట్టాయిగూడెం మండల సిపిఐకి, గిరిజన సమాఖ్యకు తీరని లోటని పేర్కొన్నారు. బుట్టాయిగూడెం మండలంలో సిపిఐ నిర్మాణంలో గిరిజనుల సమస్యల పరిష్కారంలో సోదేం వెంకటేశ్వరరావు విశేష కృషి చేశారని తెలిపారు. వెంకటేశ్వరరావు మృతికి సిపిఐ నాయకులు బళ్ళ కనక దుర్గారావు, గేదెల నాగేశ్వరరావు, తదితరులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. గిరిజనల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడి సేవలు అందించారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు కాపాడడం కోసం, వారికి చెందాల్సిన భూముల కోసం గిరిజనులతో కలసి ఐక్య పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, మాపూరి విజయ, జి.స్వాతి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, కొల్లూరి సుధారాణి సంతాపం తెలిపారు.

కొయ్యలగూడెం మండల సమితి సంతాపం : సీపీఐ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి సోదేం వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు అని, కొయ్యలగూడెం మండల సిపిఐ కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు బుట్టాయిగూడెం మండలంలో అనేక భూ పోరాటాలు చేసి గిరిజన, హరిజన, వర్గాల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు కొనసాగించారని శ్రీనివాసరావు తెలిపారు. పోలీసు కేసులు ఉన్నప్పటికీ వెనకడుగు వేయకుండా పేదల కోసమే సిపిఐ తరఫున పోరాటాలు కొనసాగించారని, ఆయన అనా రోగ్యంతో మృతి చెందడం సిపిఐకి తీరని లోటని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కామవరపుకోట మండల సమితి సంతాపం : సోదెం వెంకటేశ్వరరావు మృతికి సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. సోదెం వెంకటేశ్వరరావు సుదీర్ఘకాలంగా బుట్టాయిగూడెం మండల కార్యదర్శిగా, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించారని, ఆయన మృతి ఏజెన్సీ ప్రాంతంలోని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయన మృతికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, మండల కార్యవర్గ సభ్యులు చలమల శ్రీనివాసరావు, మీనుగుల దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కరేటి నరసింహులు, జి.సత్యనారాయణ, మహిళా సమాఖ్య సమాఖ్య నాయకులు టి. రాములమ్మ, పెండ్లి నాగమణి, ఏఐటీయూసీ నాయకులు బాలిన రమణారావు, బివి రాఘవులు, నల్లమోతుల అప్పన్న, వెంకటేశ్వరరావు, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

జంగారెడ్డిగూడెం మండల సమితి సంతాపం : సోదెం వెంకటేశ్వరరావు అకాల మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జె.వి.రమణరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోదెం వెంకటేశ్వర రావు ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసి వారికి భూములు రావడానికి తనవంతు కృషి చేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి,గిరిజనుల భూములు,వారి హక్కులను సాధించడంలో వెంకటేశ్వం రావు ఎంతో కృషి చేశారని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంతరావు, మండల కమిటీ సభ్యులు గొలిమే బాలయేసు, తాళ్లూరి నాగరాజు తదితరులు ఉన్నారు.

16 నుంచి ఈవిఎంల పరిశీలన

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలకు తొలిదశ తనిఖీ ప్రక్రియను ఈనెల 16వ తేదిన నవంబరు 10వ తేదీ వరకు పరిశీలన చేయనున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రొత్త ఓటింగ్ యంత్రాల పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ యంత్రాల పరిశీలన ఉదయం గం. 9 నుంచి సాయంత్రం 7 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తింపు కార్డుతో ఈవిఎంలు భధ్రపరచిన గిడ్డంగికి పరిశీలన ప్రక్రియకు హాజరుకావలసివుంటుందని తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - లింగపాలెం : విద్యార్థులు చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దంటూ సీఐ మల్లేశ్వరరావు పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలలో విద్యార్థులు వ్యవహరించే తీరుపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించే కార్యక్రమాలను ధర్మాజీగూడెం ప్రతిభ కాలేజీలో, శింగగూడెం ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా నిర్వహించారు. ప్రతిభ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో సీఐ పాల్గొన్నారు. శింగగూడెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తరపున విద్యావేత్తలు అబ్బూరి సూర్యనారాయణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు దశ, దిశను నిర్దేశించేలా సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రతిభ కాలేజీ కరస్పాండెంట్ సుజాతకుమారి, శింగగూడెం, కొత్తపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, రాజు, ఎస్ఐ చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ వైద్యం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలందరికీ మంచి వైద్యం అందుతుందని, రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి పేర్కొన్నారు. మండలంలో వేదాంతపురం గ్రామంలో గురువారం తహసీల్దార్ పి. నాగమణి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గంజిమల దేవి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేదలంతా మంచి వైద్యాన్ని వారి ఆరోగ్య పరిరక్షణకు అందజేసుకోగలుగుతున్నారని తెలిపారు. గ్రామాలలో నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి,గ్రామపంచాయతీ సర్పంచ్ గేలం త్రివిక్రమ రాజు,వైద్యులు, అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై క్రొవ్విడిలో దీక్షలు

విశాలాంధ్ర - నిడమర్రు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గురువారం నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో 31 వరోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో భాగంగా క్రొవ్విడి గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నిడమర్రు మండల తెలుగుదేశం నాయకులు దీక్షా శిబిరంలో చేస్తున్న దీక్షకు సంఘీభావంగా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు సంఘీభావంగా దీక్ష చేశారు. ఈ దీక్షకు టిడిపి నాయకులు ముత్యాల స్వామి, ఆదిరెడ్డి చంద్ర రావు, జనసేన నాయకులు, వృద్ధులు సైతం బాబుతో మేము అంటూ సంఘీబావం తెలియజేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదాం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : ప్రజా బ్యాలెట్‌తోనే కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను గద్దె దించుతామని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీపీఐ సీపీఎం, వామపక్ష పార్టీల పిలుపుమేరకు కొయ్యలగూడెం పట్టణంలో సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, సీపీఎం మండల కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని కోరుతూ ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ఆదాని, అంబానీ, కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కార్పొరేట్లకు పూర్తిగా లొంగిపోయిందన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతకాల సేకరణ, ప్రజా బ్యాలెట్‌తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించుతామని ఆయన పేర్కొన్నారు. శుక్ల బోయిన రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు తగ్గించాలని, గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలని, రైతులు సాగు చేసుకునే వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రాయితీని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శితాడిగడప ఆంజనేయరాజు, ఇళ్ల నర్సయ్య, కట్ట మహా లక్ష్మయ్య, మట్ట రామకృష్ణ, వెలగల రామారావు, ప్రత్తిపాటి గంగరాజు, ఎస్. శివకుమార్,ఇ.గోపి, రాచూరు.దుర్గారావు, మర్రి త్రిమూర్తులు, పిల్ల తంబారావు, ఎం. సురేష్, చెక్కిరెడ్డి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

17న రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ఈ నెల 17వ తేదీన అనంతరంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను అధిగమించేందుకు, వలసల నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించి వ్యవసాయ కూలీలను, పేదలను, రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సంఘమేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగే రాష్ట్ర సదస్సుకు మండలం నుండి వ్యవసాయ కూలీలు, పేదలు,చేతి వృత్తుల వారు, రైతులు,,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సొసైటీ మాజీ అధ్యక్షులు పాతూరి రంగారావు (రాజా) గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - ముదినేపల్లి : పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు , మాజీ సర్పంచ్ పాతూరి రంగారావు (రాజా)(62) గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య , ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ముదినేపల్లి మండలం చేవూరు గ్రామానికి చెందిన రంగారావు 25 ఏళ్లు పిఎసిఎస్ అధ్యక్షునిగా, ఒక విడత సర్పంచిగా పనిచేశారు. సీనియర్ టిడిపి నాయకునిగా మండలంలో సుపరిచితమైన వ్యక్తి. టిడిపి ఆవిర్భావం నుండి తన కుటుంబం పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఉదయం గుండెపోటు స్వల్పంగా రావడంతో గుడివాడ ఆసుపత్రికి తరలించగా మృతి చెందారు. ఈయన మరణ వార్త విన్న పార్టీ నాయకులు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, కొడాలి వినోద్, వీరమల్లు నరసింహారావు , సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , దావు నాగరాజు , చలసాని జగన్మోహన్రావు , బొంగు రవికుమార్ , కొత్తూరు విటల్ , పంతగాని సురేష్ తదితరులు రంగారావుకు పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులందరికీ 100 శాతంగ్రాస్ సాలరీ పునరుద్ధరించాలని రాష్ట్ర కన్వీనర్ విజయవర్ధన్ బట్టు డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.నాగేశ్వరరావును కలసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మీడియాతో మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ స్త్రీ పురుష ,ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 ,ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2, ఆప్తమిక్ ఆఫీసర్లకు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తూ వారికి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 167 ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హుల జాబితాను తయారుచేసి కోల్పోయిన ఆర్థిక ప్రయోజనాలు పునరుద్ధించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం సభాపతి, మీసాల మురళీకృష్ణ, అయ్యప్ప, సింగరాజు, కాపా నాగరాజు, వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్యామలాంబ అమ్మవారి వారి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎమెల్యే

విశాలాంధ్ర -కైకలూరు : పట్టణంలో వేంచేసియున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానంలో నెల 15వ అక్టోబర్ నుండి 24వ తేది వరకు జరగనున్న దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఈఓ ధర్మకర్తల మండలి వారు కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావును వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి శ్రీ చండి మహాయాగ సహిత శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల ఆహ్వాన పత్రికను అందచేసి ఈ నెల 15వ అక్టోబర్ నుండి 24వ అక్టోబర్ వరకు జరుగు పూజ కార్యక్రమాలను తెలియచేసి కర దీపికలను, గోడ పత్రికలను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ శేఖర్, ఆలయ చైర్మన్ గుర్రం రాంబాబు, రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ బూరుబోయిన మోహనరావు, కురేళ్ళ మురళి కృష్ణ, మద్దూరి ప్రసాద్ ఆటపాక ఉపసర్పంచ్ బావిశెట్టి పాము, మండవల్లి పిఏసిఎస్ అధ్యక్షులు బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కోడే వీరమ్మ సేవా సమితి అధ్వర్యంలో జడ్డు బ్రహ్మాజీ వృద్ధుల ఆశ్రమంలో భోజనం అందించారు. సేవా సమితి అధ్యక్షులు కోడే యుగంధర్, సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోడే విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు రోజులపాటు సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్నామని, వృద్దులకు పేదలకు దుప్పట్లు, రగ్గులు, నూతన వస్త్రాలు, సోమేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నామని అన్నారు. 400 మందికి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం 100 మంది వృద్దులకు భోజనాలు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పేరిచర్ల సత్యనారాయణ రాజు, గంటా సుందర్ కుమార్, గాదిరాజు రామరాజు, స్వామి, శ్రీను, రవి, బొత్స ధర్మ, బుద్ధరాజు రామకృష్ణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదవాడి ఆరోగ్యానికి భరోసా

విశాలాంధ్ర-ఆకివీడు : జగనన్న ఆరోగ్య సురక్ష పేదవాడికి ఆరోగ్య భరోసా అని ఆకివీడు ఎంపీపీ కటారి జయలక్ష్మి, రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి అన్నారు. గురువారం ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం పుట్టాడని అన్నారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ శివయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు నంద్యాల లక్ష్మి సీతారామయ్యలు మాట్లాడుతూ అనేక వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి 5 లక్షల వరకు పేదవాడి వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద భూషణ్, ఉప సర్పంచ్ జన్ను గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు మెంటే లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ ముద్దే కేశవ, దేవస్థానం చైర్మన్ నూకల సత్యనారాయణతోపాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మందపాటిని పరామర్శించిన మాగంటి బాబు

విశాలాంధ్ర-చాట్రాయి: పాము కాటుతో చనిపోయిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డిని మాజీ ఎంపీ మాగంటి బాబు పరామర్శించారు.మండల కేంద్రమైన చాట్రాయి గ్రామానికి చెందిన తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి సోదరుడు నరసింహారెడ్డిని పాముకాటు వేయడంతో మృతి చెందారు. విషయం తెలిసిన ఏలూరు ఎంపీ మాగంటి బాబు గురువారం ఫోన్ ద్వారా మందపాటి బసవరెడ్డిని పరామర్శించారు.చిన్నవయ్యస్సులో ఆయన మరణం తీరని లోటు అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రిశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు , వేణుగోపాల చారి,నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య, సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ కమిషనర్ లాం తాంతియాకుమారి, తదితర ప్రముఖులు ఫోన్ ద్వారా బసవరెడ్డిని పరామర్శించారు.

ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ సచివాలయంవద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బువ్వనపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని గురువారం ధర్నా చేశారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గవర సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలుఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలుకు రెండు పూటల పని విధానం రద్దు చేయాలని కార్మికులు పనిచేసే చోట టెంట్ లు త్రాగునీరు, మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నా అనంతరం సచివాలయం కార్యదర్శి విజయ్ కుమార్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోసూరి శ్రీను, ఏటుకూరు సత్యనారాయణ, సంకు ధర్మయ్య, గుడ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు అమ్మరాదు

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బొమ్మిడి హైస్కూల్ లో గురువారం ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేసారు. హై స్కూల్ హెచ్ఎం శ్రీదేవి అధ్వర్యంలో గ్రామంలో వివిధ షాపులను సందర్శించి ఏ విధమైన మాధక ద్రవ్యాలు, విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు అమ్మరాదని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుదే శ్రీనివాసరావు, శ్రీ పరందామరాజు , సురేష్ బాబు, సచివాలయ మహిళ పోలీసు కోనాల సుందరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ఏలూరు: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని నవజీవన బాల భవన్ మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు కోరారు. స్థానిక రామచంద్రరావు పేట లోని ఈదర సుబ్బమ్మ దేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు.ఈ అవగాహనా కార్యక్రమములో పాల్గొన్న శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దని, ఎటువంటి మత్తు పధార్థాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమే అన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ సంస్థ నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందన్నారు. జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారిని సన్మార్గంలో నడిపించాలని అన్నారు.విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి కుటుంబరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమములో జోనల్ కోఆర్డినేటర్స్ బి నెహేమియా, డి రజిత, యస్ జాకబ్ రాజు పాఠశాల ఉపాధ్యాయులు టి ప్రకాష్ రావు, కె పొట్టియ్య, పి కృష్ణ, మహిళా సంరక్షణ కార్యదర్శి సౌజన్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరు కదలాలి

విశాలాంధ్ర-చాట్రాయి: అప్రజాస్వామిక పద్ధతిలో రాజ్యాంగ విరుద్ధంగా తెదేపా అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి 33 రోజులైందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కదలాలని నూజివీడు ఎఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు కోరారు. చంద్రబాబుని అరెస్ట్ చేసి 33 రోజులైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దీని మీద ప్రత్యేక శ్రద్ధతో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు వ్యక్తిగత సమస్యగా చూడకూడదు అన్నారు. రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత ఉధృతమై సామాన్యులపై కూడా పడే అవకాశం ఉందన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంతటి దారుణమైన పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పేద కుటుంబాలకు వరం అని జంగారెడ్డిగూడెం డి ఎల్ పి ఓ ఎండి రజావుల్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తెడ్లం గ్రామంలోని ఆర్సిఎం స్కూల్లో డాక్టర్ ఆర్ ఫణీంద్ర బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజావుల్లా మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్యం అందించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రకాల రక్త పరీక్షలు, ఏడు రకాల వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో నాలుగు వందల మందికి పైగా వైద్య పరీక్షలు 87 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 14 మందిని కంటి ఆపరేషన్స్ కోసం సిఫార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మంగా కుమారి, ఎంపిటిసి బండి సుబ్బారావు, డాక్టర్ ఆంజనేయులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మి, సిహెచ్ ఓ సిద్దు సొంగా, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే విజయవాడ జోన్ డిఆర్ఎం

విశాలాంధ్ర - పాలకొల్లు: దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ జోన్ డిఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటేల్ రైల్వే స్టేషన్ల పర్యవేక్షణ నిమిత్తం గురువారం పాలకొల్లు రైల్వే స్టేషన్ కు వచ్చారు. ఈసందర్భంగా డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. నరేంద్ర ఆనంద్ పాటేల్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు బిజెపి నాయకులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలే జగన్‌కు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-ఉండి: ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికలలో గెలిపిస్తాయని వైసిపి ఉండి ఇన్‌చార్జి పి వి ఎల్ నరసింహారాజు అన్నారు. ఉండి మండలం ఉండి జడ్పీ హై స్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా బురదజల్లే ప్రయత్నం చేసినప్పటికీ జగన్‌ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జడ్పిటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

కొత్త రైళ్లు, పాత రైళ్ల పునరుద్ధరణకు రైల్వే డిఆర్ఎంకు వినతిపత్రం

విశాలాంధ్ర -భీమవరం: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ ఎ.నరేంద్ర పాటిల్‌కు పలు కొత్త రైళ్లు, పాత రైళ్ల పునరుద్ధరణ కోసం శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి వినతి పత్రాన్ని భీమవరంలో అందచేశారు. గురువారం భీమవరం విచ్చేసిన డిఆర్ఎం కు వినతి పత్రం ఇచ్చిన రంగసాయి మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి కాశీ వెళ్ళే రైలును నరసాపురం మీదుగా కాశీకి నడపాలని, భీమవరం నుంచి బెంగళూరుక రెండు రైళ్లు నడపాలని, అమరావతి ఎక్స్‌ప్రెస్ ను త్వరలో ప్రారంభించాలని కోరారు. కాశీ ఎక్స్‌ప్రెస్ ను రెండు రోజులకు ఒకసారి నడపాలని, భీమవరం- రాజమండ్రికి ప్యాసింజర్ రైలును పున నడపాలని కోరారు. డబ్లింగ్ లైన్ వేసి భీమవరం రైల్వే స్టేషన్ సుందరీకరణ చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి, గూడ్స్ రైళ్ళు ఎక్కువగా నడవడం వల్ల టౌన్ రైల్వే స్టేషన్లో ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని డిఆర్ఎం దృష్టికి రంసాయి తీసుకెళ్లారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: పట్టణంలోని 35వ వార్డు బాలికోన్నత పాఠశాల పక్కనే ఉన్న వేప చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పట్టణ పోలీసులు వెళ్లారు. మృతుడు ఎఫ్ సిఐ కాలనీ రోడ్ నెంబర్ 4 లో నివాసం ఉంటున్న అంప సత్యనారాయణ(35)గా గుర్తించారు. మృతుడు సొంతూరు ప్రకాశరావు పాలెం.ఐదు సంవత్సరాల క్రితం తాడేపల్లిగూడెం పట్టణానికి బ్రతుకు దెరువు కోసం తాపీ పని నిమిత్తం వచ్చాడని బంధువులు తెలిపారు.మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు కుమారులు ఉన్నట్లు మృతుడు బావ కాకరపర్తి చంద్రరావు తెలిపారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు పిల్లలు అనారోగ్య పరిస్థితులు కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడిఉంటాడని భావిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చంద్రబాబు విడుదల కావాలని హోమం

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడీపీ అధినేత చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులు గురువారం నవగ్రహ శాంతిహోమం నిర్వహించారు. జగ్గంపేట రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద యాగశాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవగ్రహ హెూమాన్ని తొలిరోజు ప్రారంభించారు. చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ఆయన గోత్ర నామాలతో శాస్త్ర యుక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ దంపతులు, టిడిపి శ్రేణులు ఎస్వీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర -ముసునూరు: తమ కుమారుడు కనిపించడం లేదని మండలంలోని చింతలపల్లి గ్రామస్తులు ముసునూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముసునూరు మండలం చింతలపల్లి శివారు గోగులంపాడు గ్రామానికి చెందిన గంగుల సత్యనారాయణ కుమారుడు శ్రీనివాసరావు ఈ నెల ఒకటో తేదీన మూడు గంటల సమయం లో తమ తోటలో జాడు గడ్డి కోయడానికి వెళుతున్నానని చెప్పి వెళ్లాడని ఆరోజు ఇంటికి రాకపోవడంతో గ్రామమంతా వెతికారని తెలిపారు. 3వ తేదీన తాను బెంగుళూరులో ఉన్నానని, విజయవాడ వస్తానని ఫోన్‌లో చెప్పగా ఆ రోజు ఇంటికి వస్తాడని ఎదురు చూసినా ఈ రోజు కూడా రాకపోవడంతో ముసునూరు పోలీస్ స్టేషన్‌లో తండ్రి గంగుల సత్యనారాయణ ఫిర్యాదు చేయగా,ఎస్ ఐ యం.కుటంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్యారావుపాలెంలో మాజీ ఎమ్మెల్యే పరామర్శలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావు పాలెం లో గురువారం నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల యాక్సిడెంట్ లో మృతిచెందిన మార్లపూడి ప్రసాద్ చౌదరి, మేనల్లుడు ప్రేమ్, వెన్ను నొప్పితో బాధపడుతూ మంచంపై ఉన్న గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్ల ఇంద్ర వెంకటేశ్వరరావు, బైపాస్ సర్జరీ చేయించుకున్న టిడిపి సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జి కూచిపూడి వెంకట రామారావు, గుండెకు స్టంట్ వేయించుకున్న గ్రామ పెద్ద నిమ్మగడ్డ సత్యనారాయణ, కాలు ఫ్రాక్చర్ అయిన పార్టీ సీనియర్ నాయకులు ఆదాము ల కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి ఓదార్చి, తమ సహాయ సహకారాలు ఎప్పుడు కావాలన్నా ముందుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, చిట్టూరి సూర్యనారాయణ, నందిన శ్రీనివాసు, ఆచంట సాయి, నాని, మద్దుకూరి గురునాథ్, మట్ట శ్రీను, మెండే శ్రీనివాసు, నిమ్మగడ్డ సునీల్ , వాకా శీను, నల్లా ప్రకాష్, బాబి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నన్నయకు మూడు పురస్కారాలు

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థులకు ఉన్నత విద్యలో శ్రేష్ఠతను, నాణ్యతను అందించడానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ తగిన వనరులను అందిస్తున్న ఆదికవి నన్నయ వర్సిటీకి మూడు పురస్కారాలు లభించాయని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఈ సందర్భంగా నన్నయ వర్సిటీలో గురువారం జరిగిన ఐఎస్వో ఎగ్జిట్ సమావేశాన్ని ఐక్యూ.ఎసి డైరెక్టర్ డాక్టర్ వి.పెర్సిస్ సమన్వయ సమావేశంలో విసి మాట్లాడుతూ ఐఎస్వో 50001:2018 అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణంగా ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్వో 14001:2015 అవసరాలకు అనుగుణంగా పర్యావరణ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణముగా ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్వో 22325:2020 అవసరాలకు అనుగుణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ను అమలు చేసిన కారణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్స్ లభించడం అభినందనీయమన్నారు. ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ శక్తి వినియోగాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి ఎనర్జీ మేనేజ్ మరియు వారి కార్బన్ ఫుట్ ప్రింట్స్ తగ్గించుకోవడానికి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఐక్యూ.ఎసి డైరెక్టర్ డాక్టర్.వి.పెర్సిస్, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్. ఎస్ మురళీ మోహన్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకపాలన

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్ర అరాచక పాలన కొనసాగుతుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి బాపిరాజు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు దేవరపల్లి మండలం గాంధీనగరం గ్రామంలో గురువారం సాయంత్రం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇమ్మని సూరిబాబ ఆచంట గోపాలకృష్ణ మద్దిపాటి వీరభద్రం మద్దిపాటి సోమశేఖర్ యతనపాడు సోమశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు కోయిలమూడి చినబాబు యాగంటి సాయిబాబు నందిగం బుల్లి రాజు కరుటూరి శ్రీను సత్యనారాయణ గంట బాబ్జి బి సూర్య చక్రం జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు వెంకటరత్నం టిడిపి నాయకులు జనసైనికులు మహిళలు నియోజవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

"భవిష్యత్తుకు గ్యారంటీ - బాబు ష్యూరిటీ"

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి దాట్ల సుబ్బరాజు ఆదేశానుసారం "భవిష్యత్తుకు గ్యారంటీ - బాబు ష్యూరిటీ" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తాళ్ళరేవు మండలం గాడిమొగ గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవలసిన అవసరం ప్రతి కుటుంబం మీద ఉందంటూ తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే పథకాల వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో ఏవిధమైన ఆదారాలు లేకుండా ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మందాల గంగ సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి సంగాడి శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు సంగాడి కామేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, కామాడి మాతరాజు, బొడ్డు ప్రకాష్, చింతా వీర్రాజు, మల్లాడి గోవరాజు, సీతారామరాజు, అన్నవరం, సంగాడి పేరియ్య, సంగాడి గోవరాజు, కర్రి పేరమ్మ, దాసరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర -కైకలూరు : ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసి గ్రామీణ ప్రాంతంలోని ప్రతి కుటుంబం దగ్గరకు వైద్యులను పంపిస్తూ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలని కైక లూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని రాచపట్నం గ్రామ సచివాలయ పరిధిలోని గోపవరం స్కూల్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్షకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సూపర్వైజర్స్, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు

విశాలాంధ్ర - గోపాలపురం : కష్టకాలంలో పార్టీకి వెన్నంటి ఉండి శ్రమించిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఎస్ కే ఖాదర్‌వల్లి ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం కె సి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే తలారి వెంకటరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుండి ఖాదరవల్లి విశేష కృషి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సామాజిక న్యాయ స్ఫూర్తిని అనుసరించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా ఖాదరవల్లి మాట్లాడుతూ బీసీలలో భాగమైన మైనార్టీలను గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కింది అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతోపార్టీ అభివృద్ధికి, రానున్న ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ :చదువుకునే విద్యార్థులలో ఎక్కువ శాతం మంది కి వారికి తెలియ కుండానే కంటికి సంబంధించిన ఇబ్బందులు ఉంటా యని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగానే జగనన్న కంటి వైద్య శిబిరాలను నిర్వహించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పిఎస్ఎం గర్ల్స్ హైస్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన ప్రజలు, విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాడ వాడల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్యామల, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, కామన నాగేశ్వరరావు, గాదిరాజు రామరాజు, గంటా సుందర్‌కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సూచిం చారు. గురువారం మండలంలోని కొండంగి గ్రామ సచివాలయం పరిధిలో స్కూల్ వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టారన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, బాల కుమార్, స్నిగ్ధ, కీర్తి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గా రాణి, ఏఎంసి వైస్ చైర్మన్ పాము. రవికుమార్ సర్పంచి తిరుమల శెట్టి. జ్యోతి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని జెడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్,వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన పేర్కొన్నారు.గురువారం మండలంలోని కాట్రేనిపాడులోని పాఠశాలలో సర్పంచ్ గద్దల సుహాసిని మోహనరావు, తహశీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సామాన్య రోగాలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు వైద్యం పొందడానికి సువర్ణ అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి,ఎంపిటిసి సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

విశాలాంధ్ర -కైకలూరు : ఏపీ బార్ కౌన్సిల్ ఇటీవల అమలు చేసిన 20 రూపాయలు స్టాంపు నిలుపుదల చేయాలంటూ కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించారు.20 రూపాయల స్టాంపు అమలుతో న్యాయవాదులపై తీవ్రమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్వకేట్ వెల్ఫేర్ను వయసు పరిమితిని 50 సంవత్సరాల వరకు పెంచేలా చేసేలా సవరణ చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బార్ అసోసియేషన్లోని న్యాయవాదులందరూ నిరసనలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈనెల 11 నుండి 20 వరకు నిరవధికంగా విధులు బహిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీ, ట్రెజరర్ జయ మంగళ గంగ, ఫణీంద్ర, లక్ష్మిలైబ్రరీ సెక్రెటరీ కె.రమాదేవి, స్పోర్ట్స్ ప్రతినిధి కే. మురళి పవన్, సీనియర్ న్యాయవాదులు ఏ. వెంకటరమణ కే.శరత్ బాబు, ఇందిరా,గంగాధర్ రావు, వెంకటేశ్వరరావు, పి.పవన్ కాంత్, డి.శివప్రసాద్, కోటయ్య రవిబాబు జయప్రకాష్ సుబ్రహ్మణ్యం, అలేఖ్య, శ్రావణి, భవాని తదితరులు పాల్గొన్నారు.